క్లుప్తంగా

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

మక్తల్: ఎల్లమ్మకుంటలోని ఉన్న జ్యోతిరావ్ పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులను భయపెట్టిస్తున్న టీచర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ ఉపాధ్యక్షుడు కెఎం మహేందర్ అన్నారు. శుక్రవారం మక్తల్‌లో గురుకుల పాఠశాల దగ్గర విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతున్నారన్నారు. దీంతో చాలమంది విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్తున్నారని అన్నారు. పాఠశాల సమస్యలను తల్లిదండ్రులకు తెలిపితే విద్యార్థులను టీచర్లు భయపెట్టిస్తున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అక్షయ్, శరత్‌కుమార్, మల్లేశ్వరీ, విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం



కోస్గి: ఓ ఆడబిడ్డ పెళ్లి కోసం మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష పుస్తే, మెట్టెలు అందించారు. పట్టణంలోని నాయీబ్రాహ్మణ వీధికి చెందిన నాగరాజు, లక్ష్మీ దంపతుల కుమార్తెకు వివాహం నిశ్చయమైన నేపథ్యంలో తనవంతు సాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న కల్యాణలక్ష్మి డబ్బులు త్వరగా మంజూరయ్యేలా చేస్తామన్నారు. మున్సిపల్ అధ్యక్షుడు రాజేష్, నాయకులు నటరాజ్, లాలప్ప, వెంకట్, వేణు, గోపాల్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

మాగనూర్: వడ్వాట్‌లో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామ ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి శుక్రవారం అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

5న వంటావార్పు

మరికల్: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దును కోరుతూ, ఈ నెల 5న కంపెనీ ఎదుట వంటవార్పు చేపట్టనున్నారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు హాజరు కావాలని కంపెనీ వ్యతిరేక కమిటీ సభ్యులు రాంచంద్రయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లోకి వెళ్లి ఆ గ్రామానికి సంబంధించిన బాన్యర్లను ఏర్పాటు చేశారు. ఆందోళనలను తీవ్రతరం చేయాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నారాయణపేట రూరల్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తపస్ జిల్లా అధ్యక్షులు శేర్‌కృష్ణా రెడ్డి అన్నారు. మండలంలోని జాజాపూర్, పట్టణంలోని మార్కెట్‌లేన్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నర్సింహా, కుర్మయ్య, లక్ష్మణ్, కృష్ణవేణి, జయంత్, శ్రీనివాస్, మధుసూధన్, ప్రశాంతి, శ్వేతజ, భారతి, వీణ, శైలజ, రజిని పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మాగనూర్: మండల పరిధిలోని నల్లగట్టు మారెమ్మవ్వ దేవాలయం సమీపంలో గల ఓ క్వారీలో శుక్రవారం సాయంత్రం జరిగిన బ్లాస్టింగ్‌లో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. క్వారీ నిర్వాహకుల నిర్లక్ష్యం, పరిమితికి మించి మోతాదులో బ్లాస్టింగ్ నిర్వహించడంతో దాదాపుగా 500 మీటర్ల దూరం నుంచి పెద్ద రాళ్లు వచ్చి ఎన్‌హెచ్–167 తోపాటు, పక్కను ఉన్న వ్యాపార సముదాయాలపై పడ్డాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రాంతంలో నిత్యం ప్రజలు అధిక సంఖ్యలో తిరుగుతుంటారని, ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. అధికారులు స్పందించి క్వారీ యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రశ్న పత్రాలపై అవగాహన అవసరం

కృష్ణా: పదో తరగతి ప్రశ్నపత్రాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందం సభ్యులు మధుసుదన్‌రెడ్డి, రఘురాం, మాధవ్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థులను గ్రూప్‌లుగా విభజించి ఉపాధ్యాయులు దత్తత తీసుకున్న విషయాలను తెలుసుకున్నారు. హెచ్‌ఎం నిజాముద్దీన్, రాజేశ్వర్, నాగరాజ్, రంగారావ్, టీ రేణు కా, రేణుకాదేవి, రమేష్, అమీన్‌రెడ్డి పాల్గొన్నారు.



అక్రమాలకు 'ఆసరా'

- మృతిచెందిన లబ్ధిదారుల పేరిట పింఛన్లు స్వాహా
- చిన్నపొర్లలో రూ.17 లక్షలు కాజేసిన వైనం
- ఊట్కూర్‌లో కొనసాగుతున్న విచారణ



చిన్నపొర్లలో విచారణ చేస్తున్న అధికారులు (ఫైల్)

ఊట్కూర్: అక్రమార్జనకు ఆసరా పింఛన్లను సైతం కొందరు వదలడం లేదు. చనిపోయిన లబ్ధిదారులను బతికున్నట్లుగా చూపి వారి ఐడీ మీద డబ్బులు కాజేస్తున్నారు. ఇటీవల కాలంలో మండలంలోని చిన్నపొర్లలో ఈ విషయం బయటపడింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.17 లక్షలు కాజేశారు. తెలంగాణ ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత, గీతా కార్మికులకు ఆసరా పింఛన్లను మంజూరు చేస్తోంది. వీటిని ప్రతినెల లబ్ధిదారులు పోస్టాఫీస్ లేదా ఇతర బ్యాంక్ ఖాతాల నుంచి పొందుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. కాగా సాధారణంగా లబ్ధిదారుల వేలిముద్రను తీసుకుని డబ్బులు అందిస్తారు. కానీ వారిలో కొందరు నడవలేనివారు, దివ్యాంగులు, అస్వస్థతకు గురైనవారు, వేలిముద్రలు రాని వృద్ధులు ఉంటున్నారు. ఇలాంటి వారికి పంచాయతీ కార్యదర్శి వేలిముద్ర సహాయంతో డబ్బులు అందిస్తారు. దీన్నే అక్రమార్కులు ఆసరాగా చేసుకుని డబ్బులు కాజేస్తున్నారు. కొందరు పోస్టల్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, మధ్యవర్తులు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారు. లబ్ధిదారులు చనిపోయినా వారి ఐడీ మీద అక్రమంగా డబ్బులు డ్రా చేసుకుంటున్నారు.

చిన్నపొర్లలో అక్రమాలు వెలుగులోకి..
ప్రభుత్వం ఇటీవల జీఓ నెం. 31 విడుదల చేసింది. దీని ప్రకారం పింఛన్ పొందుతున్న వ్యక్తి మృతిచెందితే, 15 రోజుల్లో అతడి భార్యకు వితంతు పింఛన్ ఇవ్వాలని ఆదేశాలు ఉన్నాయి. దీంతో చిన్నపొర్లలో ఇటీవల పలువురు మహిళలు తమకు పించన్ మంజూరుచేయాలని గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నారు. అక్కడే అసలు విషయం బయటపడింది. సదరు మహిళల భర్తలు బతికి ఉన్నట్లు చూపి వారి పేర నెల నెలా పింఛన్లు డ్రా చేస్తున్నట్లు తేలింది. దీంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు విచారణ మొదలు పెట్టారు. గ్రామంలో 545 ఆసరా పింఛన్లు ఉండగా, అందులో 41 మంది లబ్ధిదారులు మృతి చెందారని తేలింది. వారి ఐడీమీద బీపీఎం, పంచాయతీ కార్యదర్శి వేలిముద్ర సహాయంతో అనుమానం రాకుండా ఇప్పటికే రూ. 17 లక్షలు కాజేశారని బయట పడింది. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్‌పీఓ, ఎంపీడీఓ కాళప్ప గ్రామంలో విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందించారు. దీంతో బీపీఎం రూ. 1 లక్ష 83 వేల 456 లను ప్రభుత్వ ఖాతాలో జమచేశారు. ఉన్నతాధికారులు గ్రామ కార్యదర్శికి మెమో జారీచేశారు. ఉన్నతాధికారులు బీపీఎంను సస్పెండ్ చేశారు.

ఊట్కూర్ లో కొనసాగుతున్న విచారణ
ఊట్కూర్ గ్రామంలో 1751 పింఛన్లు ఉన్నాయి. కాగా ఇక్కడ సైతం పోస్టల్ సిబ్బందితో దళారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు విచారణ చేపట్టారు. సుమారు 60 మంది మృతిచెందినా వారి పేర రూ. 25 లక్షల వరకు డ్రా చేసి ఉంటారని పలువురు అంటున్నారు.

సమగ్రంగా విచారణ చేపట్టాలి

ఊట్కూర్‌లో గ్రామంలో 1751 మంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో కొందరు మృతిచెందారు. అయినా వారి పేర్లమీద డబ్బులు డ్రా చేసుకుంటున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి డబ్బులు రికవరీ చేయాలి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

– రఘువీర్, వార్డు సభ్యులు, ఊట్కూర్

విచారణ చేస్తున్నాం.

లబ్ధిదారులు మృతిచెందినా వారి పేర్ల మీద కొందరు డబ్బులు డ్రా చేస్తున్నారు. చిన్నపొర్ల 41 మంది మృతిచెందినా బీపీఎం, గ్రామ కార్యదర్శి వ్రేలిముద్ర సహాయంతో రూ. 17 లక్షల డ్రా చేశారు. విషయంపై కలెక్టర్‌కు నివేదిక అందించాం. ఊట్కూర్‌లో అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టి నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తాం.

–కాళప్ప, ఎంపీడీఓ, ఊట్కూర్

మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం



తనిఖీ చేస్తున్న పోలీసులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని పోలీసుస్టేషన్ ఎదురుగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఏఎస్‌ఐ బాలయ్య మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అందుకు వాహన యజమానులు, పిల్లల తల్లిదండ్రులు శిక్షార్హులన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని, ఇష్టారీతిగా పార్కింగ్ చేయరాదని, ఇతర వాహనాలకు ఆటంకం కల్గిస్తే ఫైన్ కట్టాల్సి వస్తుందన్నారు. ట్రిబుల్‌రైడింగ్, రాంగ్ రూట్లో పార్కింగ్ చేయరాదన్నారు.పత్రాలు దగ్గర పెట్టుకుని వాహనంపై బయటకు రావాలన్నారు.

ఊట్కూరు: మండలంలోని చెక్‌పోస్టు దగ్గర ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్‌ఐ రాములు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. సిబ్బంది రామాంజనేయులు, రవి, బాష తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రోత్సహించాలి



నందిగామలో మాట్లాడుతున్న అధికారులు

మద్దూరు: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీ ముందుంటుందని ప్రయాణికులు సంస్థను ప్రోత్సహించాలని మహబూబ్‌నగర్ రూట్ అధికారి రాంజీ తెలిపారు. కొత్తపల్లి మండలంలోని నందిగామ, తిమ్మారెడ్డిపల్లి, గోకుల్‌నగర్, మీదుగా మద్దూరు వరకు బస్సు నడపనున్నట్లు శుక్రవారం తెలిపారు. రెండు రూట్లను పరిశీలించామని వారంలో ప్రారభింస్తామన్నారు. మద్దూరు, మహబూబ్‌నగర్ వెళ్లాలంటే ఈ గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సర్పంచ్‌ల కోరిక మేరకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన దీపికలు పంపిణీ



అభ్యసన దీపికలు అందజేస్తున్న సీఆర్పీలు

మక్తల్: జక్లేర్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం అభ్యసన దీపికలను జీహెచ్ఎం ప్రకాష్ చేతులమీద పంపిణీ చేశారు. పదిలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులు పాఠశాలకు మంచి పేరు తీసుకోని రావాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు గురురాజరావు, సిద్ధి రమేష్, శ్రీనివాసులు, పీఈటీ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఊట్కూరు: ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు అభ్యసన దీపికలను పంపిణీ చేశారు. సీఆర్పీ రాజశేఖర్ గౌడ్ ఊట్కూరు, చిన్నపొర్ల, పెద్ద జట్రం, పులిమామిడి, విజ్వార్ తదితర ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ మహేశ్, అస్మత్, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమంలో ప్రభుత్వాలు విఫలం



కోస్గి: ప్రజా సంక్షేమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్ కుమార్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడోకు మద్దతుగా గ్రామాల వారీగా పాదయాత్రను శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి, గుండ్లపల్లి గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.400లకే గ్యాస్ సిలిండర్‌లు ఇస్తే నేడు రూ, 1150 లకు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నారని విమర్శించారు. మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పీజీసెంటర్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ నాయకులు జిల్లా అభివృద్ధిని విస్మరించారన్నారు. జిల్లాలో 7 డిగ్రీ కాలేజీలు ఉన్నాయని, అందులో సుమారు 1000 నుంచి 1600 వరకు విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకొని పై చదువుల కోసం మహబూబ్‌నగర్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి పీజీ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటుండడంతో కొందరు వెళ్లలేకపోతున్నారని తెలిపారు. ఇక్కడే పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తే అలాంటి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రానికి వచ్చిన సమయంలో పీజీ సెంటర్ ఏర్పాటుపై ఇచ్చిన హామీ ప్రకటనకే పరిమితం అయిందన్నారు. తక్షణమే నెరవేర్చకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలు కురుమూర్తి, గణేష్, రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

సామాన్యుడిపై గ్యాస్‌బండ



మరికల్‌లో జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- సిలిండర్ ధర పెంపుపై జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

మరికల్: సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని జెడ్పీవైస్ చైర్ పర్సన్ సురేఖ, మండల పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య అన్నారు. మరికల్‌లో శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీలు గోపాల్ పాల్గొన్నారు.

ధన్వాడ: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రాహదారిపై బైఠాయించి కట్టెల పోయిపై చాయి పెట్టి పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, సునీల్‌రెడ్డి చంద్రశేఖర్, గొనీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ, క్యాతన్‌పల్లిలో సీపీఎం పార్టీ నాయకులు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు భీమయ్యగౌడ్, కిష్టప్ప, సీపీఎం నాయకులు గోపాల్, గోవిందమ్మ, కన్కప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ వీరారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ధన్వాడలో రాస్తారోకో



దామరగిద్దలో..



మద్దూరులో..

త్వరితగతిన 'ఆధార్' అనుసంధానం



మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుపతి

ఊట్కూరు: ఓటర్ కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ సీహెచ్ తిరుపతి అన్నారు. శుక్రవారం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తిమ్మారెడ్డిపల్లితండా, అవుసలోనిపల్లి గ్రామాలలో వందశాతం ఆధార్ నమోదు జరిగిందన్నారు. పగిడిమర్రిలో 75శాతం మాత్రమే నమోదు అయిందని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తిరుపతయ్య, ఆర్‌ఐలు రాఘవేందర్ రెడ్డి, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యం'



రుద్రసముద్రంలో ఇంటి సామగ్రి అందజేస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

మక్తల్: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే తమ లక్ష్యమని వీజేఆర్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామానికి చెందిన జయమ్మ, రాజేశ్వర్‌గౌడ్‌లకు ఇల్లు లేకపోవడంతో, వెంటనే స్పందించి రూ.35 వేల తో రేకులు, సిమెంట్ ఇటుకలు తదితరల సామగ్రిని వారికి అందజేశారు. తనవంతుగా సమాజసేవ చేస్తానన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహరెడ్డి, వెంకప్ప, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం



కృష్ణాలో ఉపాధ్యాయులతో నాయకులు

నారాయణపేట రూరల్ : నాటి నుంచి నేటి వరకు విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ కృషి ద్వారానే జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అన్నారు. మండలంలోని కొల్లంపల్లి, జాజాపూర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కృష్ణా: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం బలపరిచిన గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని గుడెబల్లూర్, కున్సి, కృష్ణా, మూడుమాల్ తదితర చోట్ల ఎమ్మెల్సీ ఎన్నిలకపై ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు విరుపాక్షప్ప, గౌరవ అధ్యక్షుడు ఆశప్ప, ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్: సీపీఎస్ సమస్య పరిష్కరించే బాధ్యత పీఆర్‌టీయూ టీఎస్ తీసుకుంటుందని జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ: మోడల్ పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని పీఆర్‌టీయూ టీఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై ధన్వాడ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాలు సాధించవచ్చు



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: పట్టుదలతో కృషిచేస్తే లక్ష్యాలు సాధించగలమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ ప్రీమియర్ లీగ్–3 విజేతగా అవతరించిన పోలీసుల సర్కిల్ టీమ్‌కు బహుమతి ప్రదానం చేశారు. ఇందులో 40 సాధారణ జట్లు, మరోవైపు పోలీసులు, ప్రెస్, ప్రభుత్వ ఉద్యోగులు టీంలు పోటీపడ్డాయి.ఫైనల్లో పోలీస్ టీం విజయం సాధించింది. జట్టు కెప్టెన్ మక్తల్ సీఐ సీతయ్య, ఎస్‌ఐలు పర్వతాలు, రాములు, విజయ్‌భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ రీడర్స్ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రతి నెల 15 రోజుల మాత్రమే పని చేస్తున్నామని, మిగతా రోజులు పని కల్పించక పోవడంతో తాము అన్యాయానికి గురవుతున్నామని వాపోయారు. ఉద్యోగ భద్రత లేకుండా 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల జాబితాలోనైనా చేర్చాలని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మరికల్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థుల



మద్దూర్‌లో ..

మరికల్: మండలంలోని గాజులయ్యతండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎంగా పూజ, ఎంఈఓగా శ్రీలక్ష్మి, డీఈఓగాతః మహేష్, కలెక్టర్ బిందు, అదనపు కలెక్టర్‌గా రాంచరణ్ వ్యవహరించారు.

మద్దూరు: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో హెచ్ఎంగా వరుణ్, కలెక్టర్‌గా ఈశ్వర్, డీఈఓగా సత్యప్రకాష్, ఎంఈఓగా హారీఫ్, వీరితో పాటు మరో 37 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్ఎం రాజరత్నం, సుభాష్ కుమార్, సుజాత, శైలజ, సుభాషిణి, పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని ఆశన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, జీహెచ్ఎం ఆంజనేయులు, కాంప్లెక్స్ హెచ్ఎం బాలాజీ, హెచ్ఎం జ్యోతి పాల్గొన్నారు.

మక్తల్: రుద్రసముద్రంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం సుహాసిని, విద్యార్థులు పాల్గొన్నారు. పంచలింగాలలో.. సర్పంచ్ తిక్క మ్మ, ఎస్ఎంసీ చైర్మన్ మహదేవ్, హెచ్ఎం రఘువీర్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని అవుసలోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఖాసీం, అరుణ, భాస్కర్ పాల్గొన్నారు.